https://teluguislam.net


# సమాధిలో అనుగ్రహాలు - వాటి రకాలు

## 78వ అంశం :

విశ్వాసి అయిన మనిషికి సమాధిలో ఈ క్రింద పేర్కొనబడిన పది అనుగ్రహాలు లేక వాటిలో కొన్ని ప్రాప్తమవుతాయి.

1) సమాధిలో ప్రశాంతత, నిర్భయ స్థితి

2) నరకం నుండి రక్షించబడతాడనే శుభవార్త

3) స్వర్గ శుభవార్త. స్వర్గంలో అనుగ్రహాలు నిండివున్న తన మనోహర నివాసస్థల దర్శనం.

4) స్వర్గ అనుగ్రహాల ద్వారా ప్రయోజనం పొందటం కోసం స్వర్గం వైపున ఉన్న ఒక ద్వారం తెరువబడుతుంది.

5) స్వర్గ పడక, స్వర్గ వస్త్రాలు

6) సమాధిలో పున్నమి చంద్రుని వెలుగుతో పాటు సస్యశ్యామలమైన నందనవన దృశ్యం.

7) సమాధిలో ఒంటరితనం అనిపించకుండా ఉండటం కోసం సత్కార్యాలకు అందమైన మనిషి రూపమిచ్చి అతనికి తోడుగా ఉంచటం.

8) ప్రళయ దినాన విశ్వాస స్థితిలో లేస్తావనే శుభవార్త

9) ప్రళయం వరకూ ప్రశాంతంగా, సుఖంగా నిద్రపోగలగటం.

గమనిక : పైన పేర్కొనబడిన అనుగ్రహాలకు సంబంధించిన హదీసులు రాబోయే అంశాల క్రింద చూడండి.

## 79వ అంశం :

**సమాధిలో విశ్వాసి అయిన మనిషి ఎలాంటి బాధ ఆందోళన లేకుండా నిశ్చింతగా లేచి కూర్చుంటాడు.**

## 80వ అంశం:

**ప్రశ్నోత్తరాల్లో కృతార్థుడయిన తర్వాత అతనికి నరకం చూపించి దాన్నుంచి తను రక్షించబడతాడని శుభవార్త ఇవ్వటం జరుగుతుంది.**

https://teluguislam.net



## 81వ అంశం :

స్వర్గం వైపు రంధ్రం చేసి అతనికి స్వర్గ అనుగ్రహాల దర్శనం చేయించటం జరుగుతుంది. తన భవనం కూడా చూపించటం జరుగుతుంది.

## 82వ అంశం :

విశ్వాసికి తను ప్రళయదినాన విశ్వాస స్థితిలో లేస్తావనే శుభవార్త ఇవ్వబడుతుంది.

عن عائشة رضي الله عنها قالت : جاءت يهودية استطعمت على بابي فقالت : أطعموني أعاذكم الله من فتنة الدجال و من فتنة عذاب القبر قالت : فلم أزل أحبسها حتى جاء رسول الله ﷺ فقلت : يا رسول الله ﷺ ! ما تقول هذه اليهودية ؟ قال (( و ما تقول ؟ )) قلت : تقول أعاذكم الله من فتنة الدجال ، و من فتنة عذاب القبر ، قالت عائشة ، فقام رسول الله ﷺ و رفع يديه مدا يستعيذ بالله من فتنة الدجال و من فتنة عذاب القبر ، ثم قال (( أما فتنة الدجال فإنه لم يكن نبي إلا حذر أمته و سأحذركم بحديث لم يحذره نبي أمته أنه أعور ، و إن الله ليس بأعور ، مكتوب بين عينيه كافر يقرءه كل مؤمن ، فأما فتنة القبر فبي يفتنون و عني يسألون ، فإذا كان الرجل الصالح أجلس في قبره غير فزع و لا مشعوف ، ثم يقال له : فما كنت تقول في الإسلام؟ فيقول : الله ربي ، فيقال : ما هذا الرجل الذي كان فيكم ؟ فيقول محمد رسول الله ﷺ جاء بالبينات من عند الله فصدقناه فيفرج له فرجة قبل النار ، فينظر إليها يحطم بعضها بعضا ، فيقال له : انظر إلى ما وقاك الله ، ثم تفرج له فرجة إلى الجنة فينظر إلى زهرتها و ما فيها ، فيقال له : هذا مقعدك منها ويقال : على اليقين كنت ، و عليه مت ، و عليه تبعث إن شاء الله . )) رواه احمد (صحيح)

హజ్రత్ అయిషా (రజి-అన్హా) కథనం: ఒక యూద మహిళ నా ఇంటికి వచ్చి అన్నం పెట్టమని అడుగుతూ "అల్లాహ్ నిన్ను దజ్జాల్ ఉపద్రవం నుంచి, సమాధి ఉపద్రవం నుంచి కాపాడుతాడు. నాక్కాస్త అన్నం తినిపించు తల్లీ!" అని అంది. నేను దైవప్రవక్త (సల్లం) వచ్చేంతవరకు ఆమెను ఆపి ఉంచాను. ఆయన వచ్చిన తర్వాత నేను "దైవప్రవక్తా! ఈ యూద మహిళ అంటున్నది ఏమిటి?" అని అడిగాను. "ఏమంటుంది?" అని అరా తీశారాయన. "ఈమె అల్లాహ్ నన్ను దజ్జాల్ ఉపద్రవం, సమాధి ఉపద్రవం నుంచి కాపాడుగాక అని దీవిస్తోంది" అని చెప్పాను.

https://teluguislam.net



ఆ మాట వినగానే దైవప్రవక్త (సల్లం) లేచి నిలబడ్డారు. చేతులు చాపి దజ్జాల్ ఉపద్రవం నుంచి, సమాధి ఉపద్రవం నుంచి శరణు వేడుకోసాగారు. ఆ తర్వాత ఇలా చెప్పారు: ఏ దైవప్రవక్తా తన అనుచర సమాజాన్ని దజ్జాల్ ఉపద్రవం గురించి హెచ్చరించకుండా ఉండలేదు. అయితే నేను మీకు దజ్జాల్ గురించి మునుపు ఏ దైవప్రవక్తా తన అనుచర సమాజానికి చెప్పని విషయం చెబుతాను. అదేమిటంటే, దజ్జాల్ ఒంటికన్నువాడై ఉంటాడు (అతనికి ఒక కన్ను మాత్రమే ఉంటుంది). అతని కళ్లు ఉండేచోటుకి మధ్య 'కాఫిర్' అని రాసి ఉంటుంది. దాన్ని ప్రతి విశ్వాసి చదవగల్గుతాడు.

ఇకపోతే సమాధి ఉపద్రవానికి సంబంధించిన విషయం: మీరు సమాధుల్లో పరీక్షించబడతారు. ప్రశ్నించబడతారు. మృతుడు మంచివాడయితే సమాధిలో ఎలాంటి ఆందోళన, బాధ లేకుండా అతన్ని కూర్చోబెట్టి "ఇస్లాం గురించి నువ్వు ఏమంటావు?" అని అడగటం జరుగుతుంది. దానికి ఆ మంచి మనిషి "నా ప్రభువు అల్లాహ్" అని చెబుతాడు. తర్వాత అతన్ని "మీ దగ్గరికి వచ్చిన ఆయన ఎవరు?" అని అడగటం జరుగుతుంది. దానికి మంచి మనిషి "ముహమ్మద్ (సల్లం) దేవుని స్పష్టమైన నిదర్శనాలు తీసుకొని వచ్చారు. మేము ఆయన్ని ధృవీకరించాం" అని చెబుతాడు. అప్పుడు నరకం వైపు ఒక రంధ్రం చేయబడుతుంది. విశ్వాసి అయిన మనిషి నరకాగ్ని చూస్తాడు. అందులోని ఒక భాగం రెండో భాగాన్ని నాశనం చేస్తూ (కాల్చుతూ) ఉన్నంత తీవ్రంగా ఉంటుంది. ఆ తర్వాత అతని కోసం స్వర్గం వైపు కూడా ఒక రంధ్రం చేయబడుతుంది. విశ్వాసి అయిన మనిషి స్వర్గ రమణీయతను, స్వర్గ వసంతాన్ని తిలకిస్తాడు. అతనితో "స్వర్గంలో ఇది నీ నివాసస్థలం" అని చెప్పటం జరుగుతుంది. తర్వాత దూతలు "నువ్వు విశ్వాసం మీద జీవితం గడిపావు. విశ్వాసం మీదే మరణించావు. (ప్రళయదినాన) దైవం తలిస్తే విశ్వాసం మీదే నువ్వు లేస్తావు" అని అంటారు.

(అహ్మద్ - సహీహ్)[1]

## 83వ అంశం :

విశ్వాసికి నరకంలోని అతని ఇల్లు చూపించి "అల్లాహ్ నిన్ను ఈ ఇంటి నుంచి రక్షించాడు" అని చెప్పటం జరుగుతుంది. ఆ తర్వాత స్వర్గంలోని అతని ఇల్లు చూపించి "అల్లాహ్ నీకు ఈ ఇల్లు ప్రసాదించాడు" అని చెప్పటం జరుగుతుంది.

## 84వ అంశం :

విశ్వాసి తనకు మంచి పర్యవసానం దొరికిందన్న సంగతి తన ఇంటివారికి తెలియజేయాలనుకుంటాడు. కాని అందుకు అనుమతి లభించదు.

1) అత్తర్గీబ్ వత్తర్హీబ్ నాల్గో సంపుటి 5220వ హదీసు.

https://teluguislam.net



عَنْ اَنَسِ بْنِ مَالِكٍ رَضِيَ اللّٰهُ عَنْهُ اَنَّ رَسُوْلَ اللّٰهِ ﷺ قَالَ (( اِنَّ الْمُؤْمِنَ اِذَا وُضِعَ فِيْ قَبْرِهٖ اَتَاهُ مَلَكٌ فَيَقُوْلُ لَهُ مَا كُنْتَ تَعْبُدُ؟ فَاِنَّ اللّٰهُ تَعَالٰى هَدَاهُ قَالَ : كُنْتُ اَعْبُدُاللّٰهَ ، فَيُقَالُ : مَا كُنْتَ تَقُوْلُ فِيْ هٰذَا الرَّجُلِ ؟ فَيَقُوْلُ : هُوَ عَبْدُاللّٰهِ وَ رَسُوْلُهُ ، فَمَا يُسْأَلُ عَنْ شَيْءٍ غَيْرِهَا بَعْدَهَا ، فَيُنْطَلَقُ بِهٖ اِلٰى بَيْتٍ كَانَ لَهُ فِي النَّارِ ، فَيُقَالُ لَهُ : هٰذَا بَيْتُكَ كَانَ لَكَ فِي النَّارِ، وَلٰكِنَّ اللّٰهَ عَصَمَكَ وَ رَحِمَكَ فَاَبْدَلَكَ بِهٖ بَيْتًا فِي الْجَنَّةِ فَيَرَاهُ فَيَقُوْلُ : دَعُوْنِيْ حَتّٰى اَذْهَبَ فَاُبَشِّرَ اَهْلِيْ ، فَيُقَالُ لَهُ : اسْكُنْ .)) رَوَاهُ اَبُوْ دَاوُدَ (صحيح)

హజ్రత్ అనస్ బిన్ మాలిక్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: విశ్వాసి అయిన మనిషిని సమాధిలో ఖననం చేసినప్పుడు అతని దగ్గరికి ఒక దూత వచ్చి అతన్ని "నువ్వు ఎవరిని ఆరాధించేవాడివి?" అని అడుగుతాడు. అల్లాహ్ అతనికి సద్బుద్ధిని ప్రసాదిస్తే నేను అల్లాహ్‌ను ఆరాధించేవాణ్ణి" అని చెబుతాడతను. తర్వాత దూత అతన్ని "ఆయన (ముహమ్మద్ (సల్లం)) గురించి నువ్వు ఏమంటావ్?" అని అడుగుతాడు. విశ్వాసి అయిన మనిషి "ఆయన దేవుని దాసుడు. దైవప్రవక్త" అని జవాబు చెబుతాడు. ఆ తర్వాత అతన్ని ఇంకేమీ అడగటం జరగదు. అతనికి నరకంలో ఒక ఇల్లును చూపెట్టి "ఈ ఇల్లు నీకోసమే తయారు చేయబడింది. కాని అల్లాహ్ నిన్ను దీన్నుంచి రక్షించాడు. దీనికి బదులు నీకు స్వర్గంలో ఒక ఇల్లు ప్రసాదించాడు" అని చెప్పటం జరుగుతుంది. విశ్వాసి అయిన మనిషి అది చూసి "నన్ను కాస్త వదలుతారా? మా ఇంటివారికి ఈ శుభవార్త (అల్లాహ్ నాకు స్వర్గంలో ఇల్లు ప్రసాదించాడన్న విషయం) తెలియజేసివస్తాను" అని అంటాడు. కాని అతనితో "ఇప్పుడు ఇక్కడే ఉండు" అని అనబడుతుంది.

(అబూదావూద్ - సహీహ్)[1]

గమనికలు : 1) ఇతర హదీసుల్లో సమాధిలోకి ఇద్దరు దూతలు వస్తారని చెప్పబడగా ఈ హదీసులో మాత్రం ఒకే దూత వస్తాడని చెప్పబడింది. దీని భావం ఏమిటంటే కొందరి దగ్గరికి ఇద్దరు దూతలు వస్తారు. మరికొందరి దగ్గరికి ఒక దూత మాత్రమే వస్తాడు. 2) దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించి ఉన్నారు: ప్రతి మనిషికి రెండు స్థానాలుంటాయి. ఒకటి స్వర్గంలో, రెండోది నరకంలో. ఎవరైనా మరణించిన తర్వాత నరకంలోకి వెళ్ళిపోతే స్వర్గవాసులు అతని స్థానానికి వారసులవుతారు. 3) దైవప్రవక్త (సల్లం) గురించి అడిగే ప్రశ్నావాక్యాలు అనేక హదీసుల్లో అనేక రకాలుగా ఉన్నాయి. కొన్ని పదాల ద్వారా సమాధిలో దైవప్రవక్త ముఖారవిందం చూపించి ప్రశ్నలు అడుగుతారేమో అనిపిస్తుంది. కాని నిజానికి అలా జరగదు. పరోక్షంగా ఉన్న వ్యక్తిని గురించి ఎవరైనా "ఆ వ్యక్తి ఎవరు?" అని అడుగుతారో అలాగే ఉంటుంది. ఆ ప్రశ్నల తీరు.

---

1. కితాబుస్సున్నహ్ బాబున్ ఫిల్ యస్అలతి ఫిల్ ఖబ్రి వ అజాబిల్ ఖబ్రి (3/3977)

https://teluguislam.net



**85వ అంశం :**

నమాజ్ చేసే వ్యక్తికి సమాధిలో కొంచెమైనా భయాందోళనలు కలగవు.

**86వ అంశం :**

విశ్వాసి అయిన మనిషి ప్రశ్నోత్తరాల్లో కృతార్థుడైన తర్వాత అతనికి స్వర్గంలోని ఇతర అనుగ్రహాలతోపాటు అతని నివాస స్థల దర్శనం కూడా చేయించటం జరుగుతుంది.

**87వ అంశం**

విశ్వాసుల్లో కొందరి సమాధులు డెబ్బైగజాల (35 మిటర్ల) వరకు విశాలమవుతాయి.

**88వ అంశం :**

విశ్వాసుల సమాధుల్లో వెలుతురు నింపబడుతుంది.

**89వ అంశం :**

విశ్వాసులకు అనుగ్రహాలు, శుభవార్తలన్నీ ఇచ్చిన తర్వాత వారిని ప్రశాంతమైన సుఖదాయకమైన నిద్రలోకి పంపటం జరుగుతుంది.

**90వ అంశం :**

విశ్వాసుల్లో కొందరి ఆత్మలు పక్షుల రూపంలో స్వర్గ వృక్షాలపైన కిలకిలారావాలు చేస్తూ తిరుగుతుంటాయి.

عَنْ اَبِىْ هُرَيْرَةَ رَضِىَ اللّٰهُ عَنْهُ عَنِ النَّبِىِّ ﷺ قَالَ (( اِنَّ الْمَيِّتَ اِذَا وُضِعَ فِىْ قَبْرِه اِنَّهُ يَسْمَعُ خَفْقَ نِعَالِهِمْ حِيْنَ يُوَلُّوْنَ مُدْبِرِيْنَ فَاِنْ كَانَ مُؤْمِنًا يُقَالُ لَهُ اِجْلِسْ فَيَجْلِسُ قَدْ مُثِّلَتْ لَهُ الشَّمْسُ ، وَقَدْ اُذْنِيَتْ لِلْغُرُوْبِ ، فَيُقَالُ لَهُ اَرَاَيْتَكَ هٰذَا الَّذِىْ كَانَ قِبَلَكُمْ مَا تَقُوْلُ فِيْهِ؟ وَ مَا ذَا تَشْهَدُ عَلَيْهِ؟ فَيَقُوْلُ : دَعُوْنِىْ حَتّٰى اُصَلِّىَ ، فَيَقُوْلُوْنَ : اِنَّكَ سَتَفْعَلُ ، اَخْبِرْنَا عَمَّا نَسْاَلُكَ عَنْهُ : اَرَاَيْتَكَ هٰذَا الرَّجُلُ الَّذِىْ كَانَ قَبْلَكُمْ مَا ذَا تَقُوْلُ فِيْهِ ؟ وَ مَا ذَا تَشْهَدُ عَلَيْهِ ؟ قَالَ : فَيَقُوْلُ: مُحَمَّدٌ ، اَشْهَدُ اَنَّهُ رَسُوْلُ اللّٰهِ ﷺ، وَ اَنَّهُ جَاءَ بِالْحَقِّ مِنْ عِنْدِ اللّٰهِ ، فَيُقَالُ لَهُ عَلٰى ذٰلِكَ حُيِيْتَ ، وَ عَلٰى ذٰلِكَ مِتَّ، وَ عَلٰى ذٰلِكَ تُبْعَثُ اِنْ شَاءَ اللّٰهُ ، ثُمَّ يُفْتَحُ لَهُ بَابٌ مِنْ اَبْوَابِ الْجَنَّةِ فَيُقَالُ لَهُ : هٰذَا مَقْعَدُكَ مِنْهَا ، وَ مَا اَعَدَّ اللّٰهُ لَكَ فِيْهَا

https://teluguislam.net



فَيَزْدَادُ غِبْطَةً وَ سُرُوْرًا ، ثُمَّ يُفْتَحُ لَهُ بَابٌ مِنْ اَبْوَابِ النَّارِ، فَيُقَالُ لَهُ : هٰذَا مَقْعَدُكَ مِنْهَا وَ مَا اَعَدَّ اللّٰهُ لَكَ فِيْهَا لَوْ عَصَيْتَهُ ، فَيَزْدَادُ غِبْطَةً وَ سُرُوْرًا ، ثُمَّ يُفْسَحُ لَهُ فِي قَبْرِهٖ سَبْعُوْنَ ذِرَاعًا، وَ يُنَوَّرُ لَهُ فِيْهِ ، وَ يُعَادُ الْجَسَدُ لِمَا بُدِئَ مِنْهُ ، فَتُجْعَلُ نَسَمَتُهُ فِي النَّسِيْمِ الطَّيِّبِ ، وَهِيَ طَيْرٌ تَعْلَقُ فِي شَجَرِ الْجَنَّةِ فَذٰلِكَ قَوْلُهُ سُبْحَانَهُ ﴿يُثَبِّتُ اللّٰهُ الَّذِيْنَ آمَنُوْا بِالْقَوْلِ الثَّابِتِ فِي الْحَيٰوةِ الدُّنْيَا وَ فِي الْاٰخِرَةِ (الاية ..... ابراهيم : 27)﴾ رَوَاهُ الطَّبَرَانِيُّ وَ ابْنُ حَبَّانَ وَ الْحَاكِمُ (حسن)

హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు:. మృతుడు సమాధిలో ఖననం చేయబడిన తర్వాత లోకంలో తను వదలివచ్చినవారు (తనను సమాధిలో పూడ్చిపెట్టి తమ ఇండ్లకు తిరిగి వెళ్తున్నప్పుడు) వారి చెప్పుల శబ్దం వింటాడు. (సమాధిలో) అతనితో "లేచి కూర్చో" అని ఆదేశించటం జరుగుతుంది. అతను కూర్చుంటాడు. అతను విశ్వాసి అయితే అతనికి ఆ సమయం సూర్యుడు అస్తమించబోతున్నట్లు కనిపిస్తుంది. అతన్ని "చాలా ముందు మీ దగ్గరికి పంపబడిన ఆయన గురించి నువ్వు ఏమనేవాడివి? ఆయన గురించి నువ్వు ఏం సాక్ష్యం చెబుతావు?" అని అడగటం జరుగుతుంది. దానికి విశ్వాసి అయిన మనిషి "మీరు కాస్త కూర్చోండి. ముందు నన్ను అస్ర్ నమాజ్ చేసుకోనివ్వండి. (సూర్యాస్తమయం కాబోతోంది)" అని అంటాడు. దానికి దూతలు"నువ్వు ప్రపంచంలో నమాజ్ చేస్తూనే ఉండేవాడివి. ఇప్పుడు మేము అడిగిన దానికి సమాధానం చెప్పు. చాలా ముందు మీ దగ్గరికి పంపబడ్డారే ఆయన గురించి నువ్వు ఏమనేవాడివి. ఆయన గురించి నువ్వు ఏం సాక్ష్యం చెబుతావు" అని అడుగుతారు. ఆ మాటకు విశ్వాసి అయన ముహమ్మద్ (సల్లం). ఆయన దైవప్రవక్త అనీ, అల్లాహ్ తరపు నుంచి సత్యం తీసుకువచ్చారని నేను సాక్ష్యం చెబుతాను అని అంటాడు. అప్పుడు అతనితో "ఈ విశ్వాసం మీదనే నువ్వు జీవితం గడిపావు దానిమీదే మరణించావు. దైవం తలిస్తే ఆ విశ్వాసం మీదనే లేస్తావు" అని చెప్పబడుతుంది. ఆ తర్వాత స్వర్గద్వారాల్లోని ఒక ద్వారం తెరిచి అతనితో స్వర్గంలో ఇది నీ ఇల్లు. స్వర్గంలో అల్లాహ్ నీకోసం ఏమైతే సిద్ధం చేసి ఉంచాడో (వాటిని కూడా చూసుకో)' అని అనబడుతుంది. అవన్నీ చూడగానే అతని కోరిక ఆసక్తి పెరుగుతాయి. తర్వాత అతని సమాధి డెబ్బై గజాలు (అంటే 105 ఫీట్లు లేక 35 మీటర్లు) విశాలమవుతుంది. ఆ తర్వాత అందులో వెలుతురు నింపబడుతుంది. అతని శరీరం మొదటి స్థితిలోకి పంపించబడుతుంది. (అంటే దాన్ని నిద్రపుచ్చటం జరుగుతుంది). అతని ఆత్మ పక్షిరూపంలో స్వర్గవృక్షాల మీద ఎగురుతూ తిరుగుతూ ఉంటుంది. (సమాధిలో విశ్వాసికి కలిగే మంచి పర్యవసానం) ఈ దైవసూక్తికి వ్యాఖ్యానం: "అల్లాహ్ ఒక స్థిరమైన వాక్కు

https://teluguislam.net



ఆధారంగా ఇహలోక జీవితంలోనూ, పరలోక జీవితం (సమాధి)లోనూ విశ్వాసులకు నిలకడను ప్రసాదిస్తాడు."

(తబ్రానీ, ఇబ్నె హిబ్బాన్, హాకిమ్ హసన్)[1]

## 91వ అంశం :

విశ్వాసి ప్రశ్నోత్తరాల్లో కృతార్థుడైన తర్వాత సమాధిలో అతని కోసం స్వర్గం నుంచి పడక తెప్పించి పరవటం జరుగుతుంది. ఆ తర్వాత స్వర్గ వస్త్రాలు తొడిగించటం జరుగుతుంది.

## 92వ అంశం :

విశ్వాసి సమాధిలో స్వర్గ అనుగ్రహాల ద్వారా ప్రయోజనం పొందటం కోసం స్వర్గం వైపు ఉండే ఒక ద్వారం తెరువబడుతుంది.

## 93వ అంశం :

విశ్వాసుల్లో కొందరి సమాధులు కనుచూపుమేరకు విశాలమవుతాయి.

## 94వ అంశం :

విశ్వాసి సమాధిలోకి అతని సత్కర్మలు అత్యంత అందమైన మనిషి రూపంలో వస్తాయి. వాటిని చూసి విశ్వాసి ఆనందం, సంతోషాలు మరింత పెరుగుతాయి.

## 95వ అంశం :

విశ్వాసి తన మంచి పర్యవసానం చూసి ఎంతగా సంతోషిస్తాడంటే ప్రళయం త్వరగా సంభవించాలని ప్రార్థించటం మొదలుపెడతాడు.

## 96వ అంశం :

విశ్వాసి తనకు మంచి పర్యవసానం లభించిన ఆనందంలో వీలైనంత త్వరగా తన ఇంటివారిని కలుసుకోవాలని కోరుకుంటాడు.

عَنِ الْبَرَاءِ بْنِ عَازِبٍ رَضِىَ اللّٰهُ عَنْهُ قَالَ : قَالَ رَسُوْلُ اللّٰهِ ﷺ (( اِنَّ الْعَبْدَ الْمُؤْمِنَ وَيَاْتِيْهِ مَلَكَانِ فَيُجْلِسَانِهِ فَيَقُوْلاَنِ لَهُ: مَنْ رَبُّكَ ؟ فَيَقُوْلُ : رَبِّىَ اللّٰهُ ، فَيَقُوْلاَنِ لَهُ: مَا دِيْنُكَ ؟ فَيَقُوْلُ : دِيْنِىَ الْاِسْلاَمُ، فَيَقُوْلاَنِ لَهُ مَا هٰذَا الرَّجُلُ الَّذِىْ بُعِثَ فِيْكُمْ ؟ فَيَقُوْلُ هُوَ رَسُوْلُ اللّٰهِ ﷺ فَيَقُوْلاَنِ : وَمَا يُدْرِيْكَ ؟ فَيَقُوْلُ : قَرَأْتُ كِتَابَ اللّٰهِ فَاٰمَنْتُ بِهٖ وَ صَدَّقْتُ ، فَيُنَادِىْ مُنَادٍ مِنَ السَّمَاءِ : اَنْ قَدْ صَدَقَ عَبْدِىْ فَاَفْرِشُوْهُ مِنَ الْجَنَّةِ وَاَلْبِسُوْهُ مِنَ الْجَنَّةِ

1) ముహియుద్దీన్ దీబ్‌గారి అత్తర్‌గీబ్ వత్తర్‌హీబ్ గ్రంథం నాల్గోసంపుటి 5225వ హదీసు.

https://teluguislam.net



وَافْتَحُوْا لَهُ بَابًا إِلَى الْجَنَّةِ )) قَالَ : ((فَيَأْتِيْهِ مِنْ رَوْحِهَا وَ طِيْبِهَا ، وَ يُفْتَحُ لَهُ فِيْهَا قَبْرِهِ مَدَّ بَصَرِهِ)) ، قَالَ :(( وَ يَأْتِيْهِ رَجُلٌ حَسَنُ الْوَجْهِ، حَسَنُ الثِّيَابِ ، طَيِّبُ الرِّيْحِ، فَيَقُوْلُ : اَبْشِرْ بِالَّذِىْ يَسُرُّكَ، هٰذَا يَوْمُكَ الَّذِىْ كُنْتَ تُوْعَدُ ، فَيَقُوْلُ : مَنْ اَنْتَ ؟ فَوَجْهُكَ الْوَجْهُ الْحَسَنُ يَجِيْءُ بِالْخَيْرِ؟ فَيَقُوْلُ : اَنَا عَمَلُكَ الصَّالِحُ ، فَيَقُوْلُ : رَبِّ اَقِمِ السَّاعَةَ، رَبِّ اَقِمِ السَّاعَةَ ، حَتّٰى اَرْجِعَ اِلٰى اَهْلِىْ وَ مَالِىْ.)) رَوَاهُ اَحْمَدُ وَ اَبُوْدَاوُدَ (حسن)

హజ్రత్ బరా బిన్ అజిబ్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: విశ్వాసి అయిన దాసుని సమాధిలోకి ఇద్దరు దూతలు వస్తారు. వారు అతన్ని లేపి కూర్చోబెట్టి "నీ ప్రభువు ఎవరు?" అని అడుగుతారు. "నా ప్రభువు అల్లాహ్" అని సమాధానమిస్తాడు విశ్వాసి. దూతలు "నీ ధర్మం ఏది?" అని అడుగుతారు. దానికి అతను "నా ధర్మం ఇస్లాం" అని చెబుతాడు. తర్వాత దూతలు "మీ దగ్గరికి పంపబడిన వ్యక్తి ఎవరు?" అని అడుగుతారు. దానికి విశ్వాసి "ఆయన దైవప్రవక్త" అని బదులు చెబుతాడు. దైవదూతలు మళ్ళీ "నీకు ఈ విషయాలన్నీ ఎలా తెలిశాయి?" అని అడుగుతారు. దానికి విశ్వాసి "నేను దైవగ్రంథం చదివాను. దాన్ని విశ్వసించాను, అది నిజమని ధృవీకరించాను" అని చెబుతాడు. అప్పుడు ఆకాశం నుండి ఒక శబ్దం వస్తుంది, "నా దాసుడు నిజం చెప్పాడు. అతని కోసం స్వర్గం నుంచి పడక తీసుకురండి, స్వర్గం నుంచి వస్త్రాలు తీసుకురండి. స్వర్గం వైపున ఉన్న ఒక ద్వారం తెరవండి" అటునుంచి ఇతనికి స్వర్గ వీచికలు, పరిమళాలు అందుతూ ఉంటాయి. అతని సమాధి కనుచూపు మేరకు విశాలమవుతుంది".

దైవప్రవక్త ఇంకా ఇలా చెప్పారు: ఆ తర్వాత అతని దగ్గరికి ఓ అందమైన వ్యక్తి అందమైన వస్త్రాలు ధరించి మంచి సువాసనలు పూసుకొని వస్తాడు. వచ్చి "నీకు ప్రశాంతత, సుఖాల శుభవార్త! నీకు వాగ్దానం చేయబడిన రోజు ఇదే" అని అంటాడు. విశ్వాసి అతన్ని చూసి "నీ ముఖం ఎంత అందంగా ఉంది! నువ్వు శుభశ్రేయాలు తీసుకొని వచ్చావు. అసలు ఎవరు నువ్వు?" అని అడుగుతాడు. దానికతను "నేను నీ ఆచరణను" అని అంటాడు. అప్పుడు విశ్వాసి దేవుణ్ణి ఇలా ప్రార్థిస్తాడు: "ప్రభూ! ప్రళయాన్ని నెలకొల్పు. నా ప్రభూ! ప్రళయాన్ని త్వరగా నెలకొల్పు. నేను నా ఇంటి వారిని కలవాలి." (అహ్మద్, అబూదావూద్-హసన్)[1]

గమనిక:- ఇతర హదీసుల్లో సమాధి డెబ్బై డెబ్బైల గజాలు (అంటే 35 × 35 మీటర్లు)

1) ముహియుద్దీన్ దీబ్‌గారి అత్తర్‌గీబ్ వత్తర్‌హీబ్ గ్రంథం నాల్గో సంపుటి 5221 వ హదీసు.

https://teluguislam.net


విశాలమవుతుందని చెప్పబడగా ఈ హదీసులో దైవప్రవక్త (సల్లం) కనుచూపు మేరకు విశాలమవుతుందని చెప్పినట్లు ఉంది. ఒక హదీసు లోనయితే కేవలం డెబ్బై గజాలు, వేరొక హదీసులో నలభై నలభైల గజాలు (అనగా 20 × 20 మీటర్లు) విశాలమవుతుందని ఉంది. ఈ భేదం విశ్వాసుల ఈమాన్ మరియు వారి కర్మల హెచ్చుతగ్గులను బట్టి ఉంటుంది. వల్లాహు ఆలము బిస్సవాబ్!

## 97వ అంశం :

విశ్వాసుల్లో కొందరి సమాధులు డెబ్బై డెబ్బైల గజాలు విశాలమవుతాయి.

## 98వ అంశం :

విశ్వాసుల సమాధుల్లో వెలుగు నింపటం జరుగుతుంది.

## 99వ అంశం :

విశ్వాసి తనకు మంచి పర్యవసానం దొరికిందన్న సంగతి తన ఇంటివారికి తెలియజేయాలనుకుంటాడు. కాని అందుకు అనుమతి లభించదు.

## 100వ అంశం :

విశ్వాసికి ప్రళయం వరకూ ప్రశాంతంగా, సుఖంగా నిద్రపొమ్మని చాలా గౌరవంగా మర్యాదగా చెప్పబడుతుంది. ఆ తర్వాత అతను ప్రళయదినానే నిద్రలేస్తాడు.

## 101వ అంశం:

పశ్నోత్తరాల్లో విఫలుడయ్యే కపట విశ్వాసిని సమాధి ఒత్తుతుంది.

## 102వ అంశం :

కపట విశ్వాసి ప్రళయం వరకు ఎడతెగకుండా అదే శిక్ష అనుభవిస్తూ ఉంటాడు.

عَنْ اَبِیْ هُرَیْرَةَ رَضِیَ اللّٰهُ عَنْهُ قَالَ : قَالَ رَسُوْلُ اللّٰهِ ﷺ (( اِذَا قُبِرَ الْمَیِّتُ ...... اَوْ قَالَ اَحَدُكُمْ ...... اَتَاهُ مَلَكَانِ اَسْوَدَانِ اَزْرَقَانِ یُقَالُ لِاَحَدِهِمَا : اَلْمُنْكَرُ وَ الْاٰخَرُ اَلنَّكِیْرُ، فَیَقُوْلَانِ : مَا كُنْتَ تَقُوْلُ فِیْ هٰذَا الرَّجُلِ ؟ فَیَقُوْلُ مَا كَانَ یَقُوْلُ: هُوَ عَبْدُ اللّٰهِ وَ رَسُوْلُهُ، اَشْهَدُ اَنْ لَا اِلٰهَ اِلَّا اللّٰهُ ، وَ اَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَ رَسُوْلُهُ ، فَیَقُوْلَانِ : قَدْ كُنَّا نَعْلَمُ اَنَّكَ تَقُوْلُ هٰذَا. ثُمَّ یُفْسَحُ لَهُ فِیْ قَبْرِهٖ سَبْعُوْنَ ذِرَاعًا فِیْ سَبْعِیْنَ ، ثُمَّ یُنَوَّرُ لَهُ فِیْهِ ، ثُمَّ یُقَالُ لَهُ : نَمْ .

https://teluguislam.net



فَيَقُوْلُ : اَرْجِعُ اِلٰى اَهْلِىْ فَاُخْبِرُهُمْ؟ فَيَقُوْلاَنِ : نَمْ كَنَوْمَةِ الْعَرُوْسِ الَّذِىْ لاَ يُوْقِظُهُ اِلاَّ اَحَبُّ اَهْلِهِ اِلَيْهِ، حَتّٰى يَبْعَثَهُ اللّٰهُ مِنْ مَضْجَعِهِ ذٰلِكَ وَ اِنْ كَانَ مُنَافِقًا قَالَ : سَمِعْتُ النَّاسَ يَقُوْلُوْنَ قَوْلاً فَقُلْتُ مِثْلَهُ لاَ اَدْرِىْ . فَيَقُوْلاَنِ : قَدْ كُنَّا نَعْلَمُ اَنَّكَ تَقُوْلُ ذٰلِكَ . فَيُقَالُ لِلْاَرْضِ : اِلْتَئِمِىْ عَلَيْهِ . فَتَلْتَئِمُ عَلَيْهِ ، فَتَخْتَلِفُ اَضْلاَعُهُ ، فَلاَ يَزَالُ فِيْهَا مُعَذَّبًا حَتّٰى يَبْعَثَهُ اللّٰهُ مِنْ مَضْجَعِهِ ذٰلِكَ)) رَوَاهُ التِّرْمِذِىُّ

(حسن)

హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: మృతుణ్ణి ఖననం చేసినప్పుడు (లేక ఆయన "మీలో ఎవరి శవాన్నయినా ఖననం చేసినప్పుడు) అతని దగ్గరికి ఇద్దరు దూతలు వస్తారు. వారు నల్లగా ఉంటారు. వారి కళ్లు నీలం రంగులో ఉంటాయి. వారిలో ఒకడ్ని "ముంకిర్" అని, రెండోవాడ్ని "నకీర్' అని పిలవటం జరుగుతుంది. వారిద్దరూ మృతుణ్ణి "నీకు ఆ వ్యక్తి (అంటే ముహమ్మద్ (సల్లం)) గురించి ఏం తెలుసు?" అని అడుగుతారు. దానికి విశ్వాసి తాను ప్రపంచంలో (ముహమ్మద్ (సల్లం) గురించి ఏం చెబుతూ వచ్చాడో అదే, అనగా ఆయన దేవుని దాసుడని, దైవప్రవక్త అని చెబుతాడు. "అల్లాహ్ తప్ప వేరొక ఆరాధ్యుడు లేడని, ముహమ్మద్ (సల్లం) దేవుని దాసుడు, దైవప్రవక్త అని నేను సాక్ష్యం చెబుతున్నాను" అంటాడు. దానికి ఆ దూతలు "మాకు తెలుసు. నువ్వు ఇదే సమాధానం చెబుతావని" అంటారు. ఆ తర్వాత అతని సమాధి డెబ్బై డెబ్బైల గజాలు (అనగా 35×35 మీటర్లు) విశాలం చేయబడుతుంది. దానిలో వెలుగు నింపబడుతుంది. ఆ తర్వాత అతనితో "పడుకో" అని. అంటే దానికతను "నేను మా ఇంటివారి దగ్గరికి తిరిగివెళ్ళి వారికి (ఈ మంచి పర్యవసానం గురించి) తెలియజేయాలనుకుంటున్నాను" అని అంటాడు. దానికి దూతలు "(వీలు పడదు. ఇప్పుడు) నువ్వు నూతన వధువులా పడుకో"అని అంటారు. నూతన వధువుని ఆమె ఇంటివారిలో ఆమెకు అత్యంత ప్రియుడు (అంటే భర్త) తప్ప మరెవరూ లేపరు. (విశ్వాసి అలాగే పడుకుంటాడు) చివరికి (ప్రళయదినాన) అల్లాహ్ అతన్ని నిద్రనుండి మేల్కొలుపుతాడు.

మరణించిన వ్యక్తి గనక కపట విశ్వాసి అయితే (దూతలు అడిగిన ప్రశ్నకు) అతను "ముహమ్మద్ (సల్లం) గురించి జనం ఏదో అంటుంటే విని నేను కూడా అదే అన్నాను. అంతకు మించి నాకేమీ తెలియదు" అని అంటాడు. అందుకు దూతలు "మాకు తెలుసు. నువ్వు ఇదే సమాధానం చెబుతావని" అంటారు. ఆ తర్వాత (అల్లాహ్ తరఫు నుంచి) భూమికి "ఇతన్ని ఒత్తెయ్యి" అని ఆజ్ఞ అవుతుంది. భూమి అతణ్ణి ఒత్తేస్తుంది. దాంతో అతని శరీరంలోని ఒకవైపు ప్రక్కటెముకలు మరోవైపు పక్కటెముకల్లోకి

https://teluguislam.net



చొచ్చుకుపోతాయి. ఆ తర్వాత అల్లాహ్ అతన్ని సమాధి నుంచి లేపి నిలబెట్టేవరకు అతను అదే శిక్షలో పడి ఉంటాడు.

(తిర్మిజీ - హసన్)[1]

## 103వ అంశం :

విశ్వాసి అయిన మనిషికి సమాధిలో ఎలాంటి ఆందోళనగాని, కష్టంగాని ఉండదు.

## 104వ అంశం :

సమాధిలో విశ్వాసికి తను నరకం నుండి రక్షించబడ్డాడనీ, తనకు స్వర్గం లభిస్తుందని శుభవార్త అందజేయటం జరుగుతుంది.

## 105వ అంశం :

అల్లాహ్ మరియు ఆయన ప్రవక్తను విశ్వసిస్తూ జీవితం గడిపిన వారికి ప్రళయ దినాన వారు అదే విశ్వాసస్థితిలో లేపబడతారనే శుభవార్త అందజేయటం జరుగుతుంది.

## 106వ అంశం :

పాపాత్ముడికి సమాధిలో విపరీతమైన భయాందోళనలు కలుగుతాయి.

## 107వ అంశం :

పశ్నోత్తరాల్లో విఫలుడయ్యే పాపాత్ముడికి నరకంలోని అతని స్థానం చూపెట్టబడుతుంది.

## 108వ అంశం :

పాపాత్ముడికి "నువ్వు ఏ సందేహం మీదనయితే జీవితం గడిపావో ఆ సందేహస్థితిలోనే లేపబడతావు" అని 'శుభవార్త' అందజేయటం జరుగుతుంది.

عَنْ اَبِی هُرَیْرَةَ رَضِیَ اللّٰهُ عَنْهُ قَالَ (( اِنَّ الْمَیِّتَ یَصِیْرُ اِلَی الْقَبْرِ فَیُجْلَسُ الرَّجُلُ الصَّالِحُ فِیْ قَبْرِهٖ غَیْرَ فَزِعٍ وَ لَا مَشْغُوْفٍ ثُمَّ یُقَالُ لَهٗ فِیْمَ کُنْتَ ؟ فَیَقُوْلُ : کُنْتُ فِی الْاِسْلَامِ . فَیُقَالُ لَهٗ : مَا هٰذَا الرَّجُلُ ؟ فَیَقُوْلُ : مُحَمَّدٌ رَسُوْلُ اللّٰهِ ﷺ ، جَاءَ نَا بِالْبَیِّنَاتِ مِنْ عِنْدِ اللّٰهِ فَصَدَّقْنَاهُ . فَیُقَالُ لَهٗ : هَلْ رَأَیْتَ اللّٰهَ ؟ فَیَقُوْلُ : مَا یَنْبَغِیْ لِاَحَدٍ اَنْ یَرَی اللّٰهَ : فَیُفْرَجُ لَهٗ فُرْجَةٌ قِبَلَ النَّارِ فَیَنْظُرُ اِلَیْهَا یَحْطِمُ بَعْضُهَا بَعْضًا . فَیُقَالُ لَهٗ : اُنْظُرْ اِلٰی مَا وَقَاکَ اللّٰهُ ، ثُمَّ یُفْرَجُ لَهٗ فُرْجَةٌ قِبَلَ الْجَنَّةِ فَیَنْظُرُ اِلٰی زَهْرَتِهَا وَ مَا فِیْهَا . فَیُقَالُ لَهٗ: هٰذَا مَقْعَدُکَ ، وَ یُقَالُ لَهٗ : عَلَی الْیَقِیْنِ کُنْتَ وَ عَلَیْهِ مُتَّ وَ عَلَیْهِ

---

1) అబ్వాబుల్ జనాయెజ్ బాబు అజాబిల్ ఖబ్రి (1/856)

https://teluguislam.net



تُبْعَثُ ، اِنْ شَاءَ اللّٰهُ وَ يُجْلَسُ الرَّجُلُ السُّوْءُ فِي قَبْرِهٖ فَزِعًا مَشْغُوْفًا. فَيُقَالُ لَهٗ : فِيْمَ كُنْتَ ؟ فَيَقُوْلُ : لَا اَدْرِيْ، فَيُقَالُ لَهٗ : مَا هٰذَا الرَّجُلُ؟ فَيَقُوْلُ : سَمِعْتُ النَّاسَ يَقُوْلُوْنَ قَوْلًا فَقُلْتُهٗ . فَيُفْرَجُ لَهٗ قِبَلَ الْجَنَّةِ .فَيَنْظُرُ اِلٰى زَهْرَتِهَا وَ مَا فِيْهَا فَيُقَالُ لَهٗ : اُنْظُرْ اِلٰى مَا صَرَفَ اللّٰهُ عَنْكَ ثُمَّ يُفْرَجُ لَهٗ فُرْجَةٌ قِبَلَ النَّارِ. فَيَنْظُرُ اِلَيْهَا يَحْطِمُ بَعْضُهَا بَعْضًا . فَيُقَالُ لَهٗ : هٰذَا مَقْعَدُكَ . عَلَى الشَّكِّ كُنْتَ وَ عَلَيْهِ مُتَّ . وَعَلَيْهِ تُبْعَثُ ، اِنْ شَاءَ اللّٰهُ تَعَالٰى )) رَوَاهُ ابْنُ مَاجَةَ (1) (صحيح)

హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: మృతుడు సమాధిలో ఖననం చేయబడిన తర్వాత అతను మంచి మనిషి అయితే ఎలాంటి భయంగాని, ఆందోళనగాని లేకుండా లేచికూర్చుంటాడు. అతన్ని "నువ్వు ఏ ధర్మంపై (జీవితం) గడిపావు?" అని అడిగితే "నేను ఇస్లాంపై (జీవితం) గడిపాను" అని చెబుతాడు. తర్వాత అతన్ని "(మీ దగ్గరికి పంపబడిన) ఆ మనిషి ఎవరు" అని అడిగితే అందుకతను "ముహమ్మద్ (సల్లం) దేవుని ప్రవక్త. ఆయన దేవుని తరపు నుంచి మా దగ్గరికి మహిమలు తీసుకొని వచ్చారు. మేము అవి నిజమని ధృవీకరించాం" అని బదులిస్తాడు. ఆ తర్వాత అతన్ని "నువ్వు అల్లాహ్‌ను చూశావా?" అని అడిగితే అందుకతను "(ప్రపంచంలో) అల్లాహ్‌ను చూడటం ఎవరికీ సాధ్యం కాదు" అని అంటాడు. ఆ తర్వాత అతని కోసం అగ్నివైపు ఒక రంధ్రం తెరువబడుతుంది. అక్కడ అతను అగ్నిలోని ఒక భాగం మరోభాగాన్ని ఎలా తింటుందో చూస్తాడు. అతనితో "చూడు. అల్లాహ్ నిన్ను రక్షించింది ఈ అగ్ని నుంచే" అని చెప్పటం జరుగుతుంది. ఆ తర్వాత స్వర్గం వైపున ఒక ద్వారం తెరువబడుతుంది. విశ్వాసి స్వర్గవసంతాలు, అక్కడి అనుగ్రహాలు తిలకిస్తాడు. అతనితో "ఇది నీ నివాస స్థలం కాబోతోంది. నువ్వు విశ్వాసం మీద జీవితం గడిపావు. దాని మీదే మరణించావు. తిరిగి దైవంతలిస్తే అదే విశ్వాస స్థితిలో లేపబడతావు" అని చెప్పటం జరుగుతుంది.

పాపాత్ముణ్ణి సమాధిలో కూర్చోబెట్టినప్పుడు అతను విపరీతమైన భయాందోళనకు లోనవుతాడు. అతన్ని "నువ్వు ఏ ధర్మం ప్రకారం జీవితం గడిపావు?" అని అడిగితే, "నాకేం తెలీదు" అని అంటాడు. "మీ (దగ్గరకు పంపబడిన) ఆ మనిషి ఎవరు?" అని అడిగితే, దానికతను "నేను జనం ఏది చెబుతుండగా విన్నానో అదే చెప్పాను" అని అంటాడు. అప్పుడు స్వర్గంవైపు ఒక ద్వారం తెరువబడుతుంది. అతను స్వర్గవసంతాలను, అక్కడ ఉన్న ఇతర అనుగ్రహాలను తిలకిస్తాడు. అప్పుడు అతనితో "అల్లాహ్ నీకు లభించకుండా చెసింది ఈ స్వర్గాన్నే" అని చెప్పబడుతుంది. ఆ తర్వాత అతని కోసం ఒక నరక ద్వారం తెరువబడుతుంది. అతను అక్కడ అగ్నిలోని ఒక భాగం ఏ విధంగా

https://teluguislam.net



మరో భాగాన్ని తింటూ ఉంటుందో చూస్తాడు. అతనితో ఇలా చెప్పబడుతుంది: "ఇదీ నీ స్థానం. నువ్వు (దేవుని గురించి దైవప్రవక్త గురించి) సందేహంలో పడి ఉన్నావు ఆ సందేహస్థితిలోనే మరణించావు. దైవం తలిస్తే తిరిగి ఆ సందేహస్థితిలోనే లేస్తావు."

(ఇబ్నెమాజా-సహీహ్)[1]

## 109వ అంశం :

విశ్వాసి సమాధి సస్యశ్యామలమైన వనం అవుతుంది. అందులో నిండు పౌర్ణమిలాంటి అద్భుతమైన వెలుతురు ఉంటుంది.

గమనిక :- 53వ అంశం క్రింది హదీసు చూడండి.



1) కితాబుజ్జుహద్ బాబు జిక్రిల్ ఖబ్‌రి వల్ బలా (2/3443)